www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 06 | జనవరి | 2026 | పేజీలు: 08

## పది పరీక్షల్లో ఉత్తమ
# ప్రతిభ కనపర్చాలి

**వారంలోగా పరిష్కరించాలి**

**సర్పంచ్‌లకు శిక్షణ తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదుల న్నీ వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని, ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే..మిగతా 2లో

## "గణన" ఆశించిన
# ప్రగతి లేదు

**పక్కాగా 7వ చిన్న నీటి వనరుల గణన**

**15 లోగా పూర్తి చేయాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** 7 వ చిన్న నీటి వనరుల గణన ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, తహశీల్దార్ లు, ఎంపిడిఓలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్య క్రమం అనంతరం జిల్లా అధికారుల సమన్వయ ..మిగతా 2లో



## పుట్టుకొచ్చిన
# దొంగ ఓట్లు !

**షాద్ నగర్‌లో ఓట్ల చోరీ !!**

**సొంత ఇల్లు లేదు..**

**కిరాయిదారులు కాదు..**

**ఒక్క 14వ వార్డులోనే**

**14100 ఓట్ల గల్లంతు..**

**మున్సిపల్ కమిషనర్‌కు**

**బిఆర్ఎస్**

**నాయకుల ఫిర్యాదు**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : షాద్ నగర్ లో ఓట్ల గోల్ మాల్ పై బిఆర్ఎస్ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. వార్డులో సొంత ఇల్లు లేదు.. అక్కడ కిరాయదారులు కూడా కాదు.. అయినా అక్కడ వంద దాకా దొంగ ఓట్లు జాబితాలో పుట్టుకొచ్చాయి.. ఇది ఎలా సాధ్యం.. అని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు.. ప్రశ్నించడమే కాదు పురపాలిక మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్ లు బచ్చలి నరసింహ, జిటి శ్రీనివాస్ తదితరులు ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ సునీతకు సోమవారం ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు ప్రకారం 14వ వార్డులో 21-81,22-127, 22-127/1, 22-193, 22-95- ఇంటి నెంబర్లలో సుమారు 919 ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓటర్ల పేర్లను వారు ఇక్కడ లేకపోయినా చేర్చారని వెల్లడించారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ ఓట్లుగా గుర్తించిన ఓట్ల జాబితాను కమిషనర్ ముందు ఉంచారు. దీనిపై కమిషనర్ సునిత స్పందిస్తూ ఈ వ్యవహారం పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటామని, దొంగ ఓట్లను జాబితా నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. పురపాలిక అధికారులు సకాలంలో స్పందించకుంటే దీనిపై పోరాటం చేస్తామని నాయకుల హెచ్చరించారు.

## ఆకతాయిల
# అల్లర్లకు చెక్

**షీ టీమ్స్‌తోనే మహిళల రక్షణ**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

8



## ప్రజల నమ్మకాన్ని
# వమ్ము చేయెుద్దు

**ప్రజావాణికి 109 ఫిర్యాదులు**

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలి**

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

8



www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఉద్యోగి పాటించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పై అధికారులకు పలు సూచనలు చేశారు. జనవరి ఒకటి నుంచి నెలాఖరు వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని దీనిని మరింత పగడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా జిల్లా అధికారులు వారి సిబ్బంది రోడ్డు భద్రత నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. చాలామంది జిల్లా అధికారులు వారి సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నారని అదేవిధంగా కారు నడిపేటప్పుడు సీట్ బెల్టులు వేసుకోకపోవడం గమనించడం జరిగిందన్నారు. అందువల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ఇక నుండి ఐ.డి. ఒ.సి లోపలికి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనం దారుడు హెల్మెంట్ లేకుండా వస్తె ముందు జరిమానాలు వేయడం జరుగుతుందని, అయిన తీరు మార్చుకోకపోతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే విషయం పై అధికారులు తమ దిగువ శ్రేణి సిబ్బందికి సరైన సూచనలు, ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఆర్టీసీ, లారీ, ఆటో డ్రైవర్లకు ఈ మాసంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే 12 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, అక్కడ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత పై సమన్వయంతో పనిచేస్తామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, రోడ్డు రవాణ అధికారి మానస, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "గణన" ఆశించిన ప్రగతి లేదు

**మొదటి పేజీ తరువాయి...**



సమావేశంలో చిన్న నీటి వనరుల గణనపై కలెక్టర్ సూచనలు జారీ చేశారు. చిన్న నీటి వనరుల గణనలో మహబూబ్ నగర్ జిల్లా ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేవలం 20 శాతం గ్రామాల్లో మాత్రమే గణన జరిగిందని,జనవరి 15 లోగా నూరు శాతం సర్వేను ఆన్ లైన్ లో క్షేత్ర స్థాయిలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు,జి.పి. ఓ.లు,ఫీల్డ్ అసిస్టెంట్ లో గణన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి,ఎం.పి.డి. ఓ.లను,తహశీల్దార్ లను వెబెక్స్ ద్వారా ఆదేశించారు. మండలంలో సమావేశం నిర్వహించి గణనపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జడ్ పి సిఈఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చాలి

**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ పీడీలు లాప్టాప్ తో సహా ఒక మనిషిని ప్రజావాణిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ముఖ్యమైన అంశాలు, నివేదికలు, పథకాల అమలు తదితర అంశాలపై ప్రజావాణి తర్వాత జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సమీక్షించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన సమాచారంతో జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకుగాను జిల్లా కేంద్రంలో రెండు వేదికలను గుర్తించడం జరిగిందని, అలాగే వార్డు సభ్యులకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.





మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి సంబంధిత మున్సిపల్ మండలాల ప్రత్యేక అధికారులు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి నిర్దేశించిన ప్రొఫార్మలో నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు సంబంధించిన సమస్యలన్నీ అడిగి తెలుసుకుని పంపించాలన్నారు .

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు మెరుగు కావాలని చెప్పారు.

మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు.ముఖ్యమైన ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, నెలకు ఒకసారి తహసిల్దార్లు, ఎంపీడీవోలతో విడివిడిగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, చండూరు ఆర్డిఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం 118 ఫిర్యాదులు స్వీకరించగా , జిల్లా అధికారులకు 65,రెవిన్యూ అధికారులకు 53 ఫిర్యాదులు వచ్చాయి.

# ప్రజావాణికి (45) ఫిర్యాదులు

**ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (45) ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతి పత్రాలు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వీకరించారు.

రాష్ట్ర స్థాయి ప్రజావాణి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమానికి హాజరై జిల్లా స్థాయిలో ప్రజావాణి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని ప్రజావాణి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబరచాలని, వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు విని దరఖాస్తులు స్వీకరించే విధంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు సిబ్బంది చొరవ చూపాలని అన్నారు.

రెవెన్యూ శాఖ 19, ఇతర శాఖలు 26, మొత్తం 45 దరఖస్తులు అందాయి.

అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చూడాలని, యూరియా యాప్ లాంచ్ అయిన తరువాత యాప్ నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే ప్రతి హాబీటేషన్ లో పంచాయతీ సెక్రెటరీ, జీపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఈఓలకు యూరియా యాప్ నిర్వహణలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. రాబోయే పరీక్షలలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు వంద శాతం ఉత్తర్ణీత సాధించేల వారికి ప్రణాళికను సిద్దం చేసి దాని ప్రకారం ప్రత్యేకమైన తరగతులను నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మరింత శిక్షణ ఇవ్వాలని, అన్నారు.

అండర్-15, అండర్-19 మహిళా చెస్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లలో గెలుపొందిన అత్తాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న జి.శివాంషికను కలెక్టర్ అభినందించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# గులాబీ గుబాళింపు

**హాట్ టాపిక్‌గా మారిన మిర్యాలగూడ**

**యువనేత సారథ్యంలో కొనసాగుతున్న చేరికల పర్వం**

**500 మందితో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన  దైద సత్యం**


**కాంగ్రెస్‌కు వరుస**

**షాకులిస్తున్న నేతలు, కార్యకర్తలు**

**మున్సిపల్  ఎన్నికల వేళ హీటెక్కిన రాజకీయం**

**తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష**

**నల్లమోతు సిద్దార్థ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ  రాజకీయ చతురత, చరిష్మా  అందరినీ ఆకట్టుకుంటున్నది.  ఇటీవల పార్టీ గుర్తుతో సంబంధం  లేకుండా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో యువనేత తన మార్క్ ను కనబర్చారు. బీఆర్ఎస్ క్యాడర్ ను అత్యంత బలోపేతం చేశారు. అవిశ్రాంతంగా అన్ని గ్రామాల్లో పర్యటించారు. నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత పెంచారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహించి దిశా, నిర్దేశం, మార్గదర్శనం చేశారు. గులాబీ పార్టీలో పునరుజ్జీవం తెచ్చారు. కార్యకర్తల్లో పునరుత్తేజం కల్పించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శనం మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరుతెన్నులపై సమగ్ర అవగాహన పెంచారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని చెప్పారు. ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లో నిరాశ చెందొద్దని సూచించారు. రానున్నది మన ప్రభుత్వమే....పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన అభ్యర్థుల గెలుపుతో రేవంత్ సర్కార్ ఖంగుతిన్నది. బీఆర్ఎస్ ను నిలువరించేందుకు విఫలయత్నాలు చేస్తోంది. బీఆర్ఎస్ క్యాడర్ మళ్ళీ పుంజుకునేలోపే మున్సిపల్ ఎన్నికలకు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇంకనూ విడుదల కాలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువనేత నల్లమోతు సిద్దార్థ  అనుసరించిన వ్యూహాలు ఫలప్రదమైన ఫలితాలను ఇచ్చాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో రోజురోజుకూ గులాబీ శ్రేణులు గతం కంటే మరింతగా పుంజుకున్నాయి. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. అధికార కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రెండెండ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం. మిగిలిన మూడెండ్లలో  కూడా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రజల చూపు మళ్ళీ బీఆర్ ఎస్ వైపే మళ్ళింది. మళ్ళీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని భారీ షాక్ తగిందే. రాష్ట్రంలోనే మిర్యాలగూడ నియోజకవర్గం హాట్ టాపిక్ గా మారింది.

ఓ వైపు అధికార పార్టీ పట్ల రోజురోజుకూ ప్రజల్లో అసంతృప్తి ఛాయలు పెరిగిపోతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ   కార్యకర్తల్లోనూ  తీవ్ర అసహనం నెలకొంటున్నది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు ముదిరిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అనేక మంది నేతలు, కార్యకర్తలు  కాంగ్రెస్ పార్టీలో ఇమడలేకపోతున్నారు. గత కొంతకాలంగా గ్రామాల్లో, పట్టణాల్లో  బీఆర్ఎస్ పార్టీకి క్రేజ్ పెరిగింది. మార్పు కోసం కాంగ్రెస్ కు ఓటేసిన ఓటర్లలో అవగాహన పెరిగింది. రేవంత్ సర్కార్ ను గద్దె దించేందుకు సన్నద్ధమవుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పట్టణాల్లో రాజకీయం హీటెక్కింది. ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపర్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలో పదేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. రైతన్నను రాజును చేయాలనే ఉక్కు  సంకల్పంతో కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయి. రేవంత్ సర్కార్ పాలనలో అన్నదాతలు యూరియా కోసం క్యూ లైన్లలో నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. గులాబీ శ్రేణులు మరింత బలోపేతమయ్యాయి. మిర్యాలగూడ పట్టణ ఓటర్లు సైతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకునేందుకు సన్నద్ధమవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అవుతున్నది.

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని  బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు దైద సత్యం 500 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరంతా టీఎస్ ఆగ్రోస్ మాజీ చీఫ్ తిప్పన విజయసింహారెడ్డి,  నల్లమోతు సిద్దార్థ సమక్షంలో బీఆర్ ఎస్  పార్టీలో చేరారు. 34 ,35 వార్డుల ఇంచార్జీలు కోల రామస్వామి, దైద వెంకటేష్, డీవీపీ సుబ్బా రావు  అధ్వర్యంలో చేరిన  వీరికి నల్లమోతు సిద్దార్థ  కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కే దక్కుతుందన్నారు. మున్సిపల్  ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని నల్లమోతు సిద్దార్థ సూచించారు. ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించాలని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. రెండున్నర ఏండ్ల  కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిపాలన అగమ్యగోచరంగా మారిందన్నారు.కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి చీరంజీవి, మొండికత్తి లింగన్న, నల్లగంతుల నాగభూషణం, దోనేటి సైదులు, భాస్కర్ తో పాటు  పార్టీలో చేరిన వారు షేక్ గౌస్, నందిపాటి నరేష్,దైద శ్రీకాంత్, దైద సంపత్, బొంగరాల నాగయ్య, దైద వెంకటేష్, దైద రవి కిషోర్, దైద శరత్ కుమార్,దైద విజయకుమారి, బలుగూరి తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సి సి రోడ్డు ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు..



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మండలంలో నేర్రపల్లి గ్రామంలో ఎమ్మెల్యే  మాల్ రెడ్డీ రంగారెడ్డి  నిధులతో ఐదు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు నెర్రపల్లి గ్రామ సీనియర్ నాయకులు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాల్ రెడ్డీ రంగారెడ్డి సహకారం తో నేర్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఓర్సు హేమలత ఉప్ప సర్పంచ్,వేణు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ్డు యాదగిరి రెడ్డి ,దుబ్బాక లింగం, తాళ్లకృష్ణ , ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నిమ్మల నాగరాజు, పచ్చల సైదులు, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం, గుడ్డేటి అరుణ్, మేకల పద్మ, గొడ్డన్ల రేణుక ,బద్దుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా భద్రతే పోలీసు బాధ్యత"






**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అప్పన్నపల్లి నందు "సురక్ష పోలీసు కళాబృందం", షీటీం,  సంయుక్తంగా సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేస్తే ఉత్తమ భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. పోలీసు కళాబృందం సభ్యులు పాటలు, సందేశాల ద్వారా అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై మాట్లాడుతూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ నియంత్రణ, మొబైల్ డ్రైవింగ్ చేయరాదని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.

అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, ఓటీపీ, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని, మోసాలకు గురైతే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

బాల్య వివాహాలు, అక్రమ రవాణా, గుడ్ టచ్?బ్యాడ్ టచ్, పోక్సో చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, బాలికలు, మహిళల భద్రతకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తోందని, అవసరమైతే షీటీం నంబర్ 8712659365 సంప్రదించాలని తెలిపారు.

జిల్లా యువత, బాలబాలికలు మంచి భవిష్యత్తు సాధించాలని జిల్లా ఎస్.పీ. సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు.

ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్  ఫౌజియా, ఎస్ఐ  సుజాత, షీటీం ఏఎస్ఐ  జయరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
మంగళవారం |06| జనవరి | 2026

## శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను

# కఠినంగా శిక్షించాలి

### మండల కేంద్రంలో బీజేపీ మహా ధర్నా



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండలంలోని భంధనపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చి బూడిద చేయడానికి యత్నించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ మొగలాయిల పాలనలో చిత్రహింసలకు గురి అయి మాన ప్రాణాలను బలిదానం చేసిన హిందువులకు నేనున్నాను అంటూ హిందువుల పక్షాన నిలబడి కొట్లాడి మొగలాయిలను తరిమి కొట్టి యావత్ హిందూ సమాజానికి అండగా ఉండి వీరోచిత పోరాటం చేసిన యోధుడు ఛత్రపతి శివాజీ అని, హిందువుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఛత్రపతి శివాజీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న గ్రామస్తులు ఆయన స్ఫూర్తి ని,ఆయన వీరోచిత పోరాట గాధలను రాబోయే తరాలకు తెలియజేసి యువతలో, విద్యార్థులలో నరనరాన దేశభక్తిని పెంచే విధంగా శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొంత మంది దుండగులను అర్ధరాత్రి విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చి బూడిద చేయడానికి యత్నించడం చాలా దురదృష్టకరమైన సంఘటన అని ఈఘటన పై పోలీసులు వెంటనే విచారణ జరిపి ఘటనకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏసీపి ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు హిందువులను పెద్ద ఎత్తున సంఘటితం చేసి పోరాటం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ వడ్లకొండ రవి కనగంటి కృష్ణారెడ్డి రావుల అనిల్ మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ తొర్రూర్ రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు మండల ఉపాధ్యక్షులు చిర నాగరాజు గోరంట్ల ప్రభాకర్ పెద్దోజు వీరబ్రహ్మం మునవతు భద్రు నాయక్ మండల కార్యదర్శి కొంగ అశోక్ మందపురి రాజశేఖర్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారె అశోక్ మండల నాయకులు మెరుగు శీను సురేష్ నాయక్ యువమోర్చ నాయకులు రాసాల రాకేష్ జక్కుల సందీప్ దామోదర్ రాకేష్ సిద్దు బండారి దినేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రాఫ్టు ఓటరు జాబితా పై రాజకీయ నాయకులతో సమావేశం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం అలియాబాద్ మున్సిపల్ 20 వార్డుల డ్రాఫ్టు ఓటరు జాబితా పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రాఫ్ట్ జాబితాలోని 20 వార్డుల్లో ఓటర్లను ప్రతి ఒక్కరూ సరి చూసుకోవాలని సూచించారు. ఒక వార్డు లోని ఓటరు పేరు వేరే వార్డులో వచ్చినట్లయితే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఓటర్ నమోదు, తొలగించటం గురించి ఈఆర్ఓ కి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశం లో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.ఓ వేణు గోపాల్, టీపీఓ వికాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 90 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 90 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో జడ్పి సిఈఓ వెంకట రెడ్డి, డిఆర్ డిఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా దురాక్రమణలను ఆపాలి

### మిర్యాలగూడలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** వెనిజులాపై అమెరికా చేస్తున్న దురాక్రమణను ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిజుల దేశంలో అధికార మార్పు తెచ్చేందుకు ఆ దేశ అధ్యక్షులు మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా ప్రభుత్వం కుటిలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రపంచ శాంతి కాముకుడినని గొప్పలు జరుపుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ పక్క దేశాలపై బాంబు దాడులకు పాల్పడడం, యుద్ధాలు చేయడం సిగ్గుచేటన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణలను దేశ పౌరులు ఖండించాలని పిలుపునిచ్చారు. వెనిజులలో ఉన్న చమురును తమ ఆధీనంలోకి తీసుకోవాలని ట్రంపు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెనిజుల చుట్టూ తన సైనిక, నావిక దళాలను అమెరికా మోహరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమార్ధగోళంలోని దేశాలను అమెరికా నియంత్రణలోకి తెచ్చుకోవాలని ట్రంప్ ఉన్నారని విమర్శించారు. పొరుగు దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెనిజులా నికరాగువ, క్యూబా దేశాలకు వ్యతిరేకంగా అమెరికా దాడులకు ప్రయత్నిస్తుందని చెప్పారు. అమెరికా దురాక్రమణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు బిఎం.నాయుడు, మంద రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్ రెడ్డి, నజీర్ పాల్గొన్నారు

## స్వామి వారికి బండారి సమర్పణ

### అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా

### అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి మహా జాతర







**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని శ్రీ అయినవోలు మల్లికార్జున స్వామి వారికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో బండారి సమర్పణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.

తెలంగాణలోని 33 జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు సేవా సమితి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తమ ఇండ్ల నుండే అత్యంత నిష్టతో పసుపు (బండారి)ను. అపారమైన భక్తితో నెత్తిన గంపలతో పసుపుపొండారి మల్లికార్జున స్వామి స్మరణతో వేలాది మంది కదలివచ్చారు. అనంతరం భక్తులందరూ కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, కోలాటాలు, భజనల మధ్య సాగిన ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం స్వామి వారికి భక్తిపూర్వకంగా బండారిని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు నవీన్, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# కూలీలను ఉపాధికి దూరం చేస్తున్న కొత్త పథకం

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, క్రమక్రమంగా నిర్వీర్యం చేసి చివరకు రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ అందులో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ జీరామ్ జీ గా పేరు పెట్టిందని దీనికి సంబంధించిన బిల్లు 16 డిసెంబర్ పార్లమెంటులో ప్రవేశపెట్టి ఎటువంటి చర్చ లేకుండానే నిరసన ల మధ్య 18 డిసెంబర్ బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టంగా ఆమోదింప చేసిందని ఈ బిల్లులో పంచాయతీల ద్వారా పనులు అమలు కావలసి ఉండగా, కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంపు చేసి వ్యవసాయ సీజన్లో కూలీల కొరత లేకుండా ఉపాధి పనులను 60 రోజుల వరకు తాత్కాలికంగా నిలిపివేసి వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర జిల్లా బ్లాకుల స్థాయిలో పనులు ప్రణాళికలు వారానికి ఒకసారి కూలీ చెల్లింపు ఏబీసీలుగా గ్రామ పంచాయతీలో విభజన కేంద్రం నిర్ధారించిన పారామీటర్స్ ఆధారంగా రాష్ట్రాల వారీగా ఉపాధి పనుల కేటాయింపు కేటాయింపులకు ఆదరంగా నిధులు ఖర్చు చేస్తే దాన్ని రాష్ట్రాలే భరించడం ఉపాధి పనిలో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40% నిధుల కేటాయింపు ఈ బిల్లులో ప్రధాన అంశాలుగా ఉన్నాయని గ్రామీణ ప్రాంత పేద ప్రజలు పట్టణాలకు వలస బాట పట్టడం ప్రభుత్వం యెడల గ్రామీణ పేదల్లో వ్యతిరేకత వ్యక్తం కావడం దృష్టిలో పెట్టుకొని ఈ వ్యతిరేతను చల్లార్చేందుకు యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం తేవడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నికరమైన ఆదాయ కల్పన వనరుల ఉత్పాదకత అభివృద్ధి లక్ష్యాలుగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యంగా ప్రకటించింది అని 2009లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా యూపీఏ ప్రభుత్వం పథకం పేరు మార్చిందని ఈ పనుల క్రింద జాబ్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పిస్తామని చెప్పిందని 2024 నాటికి దేశంలో జాబు కార్డులు పొందిన కుటుంబాలు తొమ్మిది కోట్ల రెండు లక్షలు గా ఉన్నాయని ఉపాధి పథకం ప్రారంభమైన దగ్గర నుండి ఇప్పటివరకు కుటుంబాలకు వంద రోజులు పని కల్పించడంలో పాలక ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయని నూతి శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### ఉపాధి పొందడం ప్రజల హక్కు

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం అనుగుణంగా పనిచేయకపోయినా అవకతవకలు అవినీతితో నిండి ఉన్న గ్రామీణ ఆదివాసి ప్రజలకు ఈ పథకం కొంత మేరకు ఉపశమనంగా ఉంటుందని దీన్ని కూడా వారికి లేకుండా చేసేందుకే కేంద్ర నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన కొత్త గ్రామీణ ఉపాధి చట్టం ఉపాధి పొందడం ప్రజల హక్కు అది బిక్ష కాదు నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

### ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ

కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితిలోనూ గ్రామీణ రైతులకు, పని చేసే వారికి బువ్వ పెట్టింది ఉపాధి పథకం అని భారత ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు ఉపాధి హామీనే ఒక ముఖ్యమైన మూల స్థంభగా నిలిచిందని అయితే ఇప్పుడు తెచ్చిన చట్టం రాష్ట్రాలపై కొంత భారం మోపుతుందని వాటిని తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఎలా ఎదుర్కోవాలి అంటే, తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందు ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని అంత మాత్రమే కాదు గ్రామాలలో ఎక్కువ కమ్యూనిటీ మొక్కల పెంపకం చేపట్టాలని దీనివల్ల ఎక్కువ మంది ఒకే దగ్గర పని చేయడానికి వీలు అవుతుందని ఆ కమ్యూనిటీ స్థలాలలో పండ్లు తోటల పెంపకం కూరగాయల పెంపకం చేపట్టాలని చిన్న గ్రామ పంచాయతీలకు ఆర్థిక దన్నుగా అది ఉపయోగపడుతుందని ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణం చేసి చేపల పెంపకం చేపట్టాలని నూతి శ్రీకాంత్ గౌడ్ సూచించారు.

# మానసిక దృఢత్వానికి చెస్ చక్కని క్రీడ




**వరంగల్, అక్షిత బ్యూరో:** చెస్ నెట్వర్క్ ఆధ్వర్యం లో చెస్ బోర్డు పంపిణి చెస్ నెట్వర్క్ గ్లోబల్ కార్యక్రమ ఫౌండర్,ఆర్గనైజర్ కొదటి సుధీర్ కెనడా, సామల జయప్రకాష్ ఫౌండేషన్,( మన అమెరికన్ తెలుగు అసోసియేషన్) ఆధ్వర్య లో చేస్ బోర్డ్స్ పంపిణి చేశారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతా చదరంగం ఆరోగ్యకరమైన ఆట అని, సరైన నిర్ణయాలు తీసుకోవడం లాంటి మెలకువలను ఈ ఆట నేర్పుతుందని, క్రమశిక్షణను కూడా పెంపుతుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక ప్రాథమిక ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్నారైలు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

మాట అధ్యక్షులు కిరణ్ దుద్దజీ, విజయ్ కాలల్, శ్రీధర్ గుడాల మల్లిక్ బొల్లా, సామల బాబు రావు,స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ ,గుండు చందన తదితరులు ఆటలు ప్రత్యేకముగా చెస్ పై అవగాహన కల్పించినారు,

ప్రధానోపాధ్యాయులు శారద బాయి వరంగల్, ఖిలవరంగల్ కళాశాల, పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు కట్ల శ్రీనివాస్ జిల్లా సైన్స్ అధికారి, విజయ్ కుమార్,గడ్డం భాస్కర్, వెనిశెట్టి రాజన్న, గంప అశోక్, రెహ్మాన్, రాదా కృష్ణ, యాసర్, పూర్ణిమ పాల్గొన్నారు. ప్రతి 20 విద్యార్థులకు చెస్ బోర్డు చొప్పున 800 చెస్ బోర్డు, కాయిన్స్,, ట్రైనింగ్ బుక్ అందచేశారు వరంగల్ ఖిలవరంగల్ మండల లో ని అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాల ల కు అందచేశారు.

# ఓటర్ లిస్ట్ సరి చేయకుంటే రానున్న ఎన్నికలు బహిష్కరణ చేస్తాం

## బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో ఓటర్ల మార్పు చేర్పులు జరిగిన తప్పిద్దాలు సరిచేయాలనీ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సోమవారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ,యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు జెర్కొని రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జెర్కొని రాజు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 వార్డులు కలవు. ఒక వార్డ్ లోని ఓటర్లు మరో వాటిలో మార్పులు చేర్పులు జరిగాయి. ఇలాంటి మార్పులు చేర్పుల తప్పిదాల వల్ల రిజర్వేషన్లు తారుమారు అయ్యే అవకాశం ఉంది. ఆశావాదులకు తీరని అన్యాయం జరుగుతుంది. కావున సంబంధిత అధికారులు వెంటనే మార్పు చేర్పుల తప్పిదాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు,సుల్తాన్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నీలం స్వేత,మంద సుధాకర్, ఆకుల సురేష్, కసరమోని మల్లేష్, శంకర్ నాయక్, కొండ్రు ప్రవీణ్,మడుపు గోపాల్,కొత్త గణేష్ గౌడ్,వార్డు అధ్యక్షులు సోప్పరి కరుణాకర్, కర్నె అరవింద్, నఉసు శివ,కనుగుల మహేష్,దయచారి, శ్రవణ్, త్రిలోక్,మనిష్, మహేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

# రజక సంఘం ఆధ్వర్యంలో ప్రసన్న ప్రశాంత్‌కు సన్మానం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికలలో ఆత్మకూర్ మండల కేంద్రం లో మూడవ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన రజక జాతి ఆడబిడ్డ..పైళ్ళ ప్రసన్న ప్రశాంతును సోమవారం రోజున రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి,ఉపాధ్యక్షులు ఎలిమినేటి నరేష్,ప్రధాన కార్యదర్శి పైళ్ళ ప్రశాంత్,మాజీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ,ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు ఎలిమినేటి నాగేష్,సభ్యులు ఎలిమినేటి ఎలేందర్,పోతుగంటి ఉప్పలయ్య,వేలుమ కన్నె స్వామి,ప్రశాంత్,యాదయ్య నరసయ్య,సత్తయ్య, పుల్లయ్య,చంద్రయ్య, యాదయ్య,రవి,అభి,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## గ్రామపంచాయతీ కార్మికులపై ప్రజాప్రతినిధుల, అధికారుల వేధింపులు ఆపాలి: సిఐటియు



**వలిగొండ/ అక్షిత న్యూస్:** గ్రామాలలో నూతనంగా గెలిచినటువంటి ప్రజా ప్రతినిదులు గ్రామపంచాయతీలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులపై ఇలాంటి సమస్యలు లేకున్నా వారిపై కక్ష సాధింపు పాల్గొనడం కరెక్ట్ కాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సోమవారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కొత్త పాలక వర్గాలు వచ్చి నెలరోజులు గడువక ముందే వారిపై వేధింపులు ప్రారంభించారు ఇది సరైంది కాదు.గ్రామ వారిపై వేదిపు లు మరిచిపోయి వారి జీవనోపాధి గురించి ఆలోచించాలని వారిని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికులు సరిగ్గా పనిచేస్తనే సర్పంచ్ ల కు మంచి పేరు ఉంటుదని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి, వారిపై రాజకీయ వేదిపులు ఆపాలని ప్రజా ప్రతినిధులు ను, అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఉవర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు -కార్యదర్శి కొండే నర్సింహా, ఉక్కుర్తి. రాములు, అంజయ్య, తాళ్ల సత్తయ్య, బోడ వెంకటేష్,స్వామి, లలిత, రేణుక, పావురాలు శ్రీను, రామ్మూర్తి,, శంకర్, శ్రీరాములు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు...

**వన దేవతలకు మొక్కులు సమర్పించిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దంపతులు....**

**పాల్గొన్న సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు తీగల...**



**సత్తుపల్లి ,అక్షిత న్యూస్:** ములుగు జిల్లా , తాడ్వాయి మండలం మేడారంలో తెలంగాణ వన జాతర , తెలంగాణ రాష్ట్రంలో కుంభమేళాగా పిలుచుకునే జాతర వన దేవతలు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు మొక్కులు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు కేంద్ర కమిటీ , సింగరేణి అన్ని ఏరియాల నాయకులు.సత్తుపల్లి తీగల క్రాంతికుమార్ ఐఎన్టియుసి నాయకుల తో కలిసి సోమవారం అమ్మవార్లను దర్శించుకున్నారు.కార్మికులు , కుటుంబ సభ్యులు , బంధు మిత్రులు , శ్రేయోభిలాషులపై సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దీవెనలు ఉండాలని కోరుకున్నామని తెలియజేసిన తీగల క్రాంతికుమార్.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు త్యాగరాజన్ , నరసింహారెడ్డి , ధర్మపురి , కంపేల్లి సమ్మయ్య , జెట్టి శంకర్రావు , సత్తుపల్లి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు బాలాజీ , పోగుల నాగేశ్వరరావు , నాయకులు ప్రసన్న , సురేష్ , శ్రీధర్ , రషీద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరమ్మ యాది: శివనగర్ జీవిత మనాది

**బిడ్డల గన్న అమ్మల పాదాలకు వందనాలు..**




**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణా నేలంతా అమ్మల ఆరాటం బిడ్డల పోరాటం ఇదే ఇక్కడ నిత్య జీవన విధానమైంది.అమ్మలకు త్యాగమే తప్ప సుకూన్ లేని జీవితాలే తెలంగాణాలో ఎక్కువ. ఉత్తర తెలంగాణలో ఈ కష్టం పాళ్లు ఇంకా ఎక్కువ. ఇక్కడి తల్లులకు బిడ్డల సోయి తప్ప ఇంకా వేరే ఏ అభీష్టాలు ఉండవు. అలాంటి తల్లి మా వడ్డేపల్లి రాజేశ్వరి అమ్మ.

తెలంగాణలో వరంగల్ ఎప్పటికీ ఒక ప్రత్యేక ప్రాంతమే..నిలువెల్లా పోరాటాన్ని నింపుకున్న ప్రాంతం వరంగల్..అందునా వరంగల్ టౌన్..అండర్ రైల్వే గేట్ ఒక విస్ఫోటన కేంద్రం.

తెలంగాణలో జరిగే రాజకీయ మార్పులకు పునాది స్థానం వరంగల్లు టౌన్ ది. వరంగల్ టౌన్ లో జరిగే రాజకీయ చలనానికి కేంద్ర బిందువు అండర్ రైల్వే గేట్ ప్రాంతం. ఇది బహుజనుల అడ్డా.

**రెక్కల కష్టాన్ని నమ్ముకున్న గడ్డా ఇది. ఇలాంటిదే మా శివ నగర్.**

శ్రీకాంత్ రాజేశ్వరి అమ్మకు రెండవ కుమారుడు.అది మొదలు డిగ్రీ వరకు మా అడ్డా ఆ ఇళ్లే. దోస్తు వడ్డేపల్లి శ్రీకాంత్ ఇల్లే కేరాఫ్ అడ్రస్. సుమారుగా 10 15 మంది ఎప్పుడూ ఆ ఇంట్లోనే..ఎప్పుడూ సందడిగా ఆ ఇల్లు. శ్రీకాంత్ తమ్ముడు రజినీకాంత్ అప్పుడు చాక్ పీస్ మీద కళాఖండాలు చెక్కడం నేటికీ నాకు గుర్తుంది. ఇక శ్రీధర్ అన్న. ఆయన మమ్మల్ని ఎప్పుడూ ఒక్కమాట అన్నట్టు గుర్తుకు కూడా లేదు. అక్క కూడా.

**అలా జీవితంలో ఆ ఇంటితో అనుబంధం.**

ఇక హోలీ వచ్చింది అంటే..శివ నగర్ అంతా మాదే..మేము పూసుకున్నంత రంగు శివ నగర్ లో మరెవరూ పూసుకోలేదు..

ఎందుకంటే మా మనసులకు ఎటువంటి రంగూ లేదు..ఇప్పటికీ ఇక అమ్మ విసుగు లేకుండా మాకు ఎన్ని వందల సార్లు చాయ్ అందించిందో..చిన్నప్పుడే శ్రీకాంత్ నాన్నగారు చనిపోవడం వల్ల అమ్మ మెడికల్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం చేసేది.

అప్పుడు ఎవని బాధ వానికి ఉండే..అందరి బాధలు తీర్చి అక్కున చేరుకునే కేంద్రం వడ్డేపల్లి రాజేశ్వరి అమ్మ ఇల్లు.

అమ్మకు సీరియల్స్ అంటే పిచ్చి...ఆ సీరియల్ లో క్యారెక్టర్ లల్లో జీవించేది అమ్మ. మాకేమో క్రికెట్ కావాలి. అమ్మకు సీరియల్స్. అప్పుడే సీరియల్స్ మాఫియా సగటు మధ్యతరగతి మహిళల మీద దాడి చేస్తున్న గ్లోబలైజేషన్ రెండవ దశ అది. సీరియల్స్ చూస్తూ ఎమోషన్ అవుతున్న అమ్మను మేం ఎంత ఆట పట్టించేవాళ్ళమో!!

**మిస్ యూ అమ్మా..**

తొలితరం భావోద్వేగాలు... ఆకలి..మనిషిని మనిషి అర్థం చేసుకునే తత్వం సమాజంలో ఎలా ఉండాలి మనిషి సంఘజీవిగా ఎలా ఉండాలి అనేది అన్ని బహుశా ఇక్కడే నేర్చుకుని ఉంటాం..అలాంటి ఇంట్లో ఆరోజుల్లో మాకు ఆశ్రయం కల్పించి మా జీవన విధానాన్ని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషించిన వడ్డేపల్లి రాజేశ్వరి అమ్మకు పాదాభివందనాలు తెలియజేస్తూ..(డా.చింతం ప్రవీణ్ కుమార్ తెలుగు విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ట్స్, సైన్స్ కళాశాల కాకతీయ విశ్వవిద్యాలయం)

# నూతన్ కల్ గ్రామ సమస్యలపై వినతిపత్రం

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** నూతన్ కల్ గ్రామంలోని అంగన్వాడీ సెంచర్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ నూతనకల్ గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడి టీచర్లు లేక ఒక సెంటర్ పూర్తిగా మూసివేయడం జరిగిందని, మరో అంగన్వాడి సెంటర్ లో వేరే గ్రామం ఇన్చార్జి తో తాత్కాలికంగా అంగన్వాడి నడుపడం జరుగుతుందని, అంగన్వాడికి కూడా ఆయమ్మ లేక పిల్లలకు ఇబ్బంది జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల మేరకు రెండు అంగన్వాడీ కేంద్రాలకు ఇద్దరు అంగన్వాడి టీచర్లకు ఇద్దరు హెల్పర్స్ ని ఏర్పాటు చేసి మా గ్రామంలో సమస్యను తీర్చాలని కోరారు. సుమారు 4వేల జనాభా ఉన్న గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పోషిక ఆహార విషయంలో, అంగన్వాడి పిల్లలను పంపే విషయంలో గ్రామస్తులు చాలా ఇబ్బందికి గురవుతున్నారన్నారు. నూతనకల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఒక ఆశా వర్కర్ పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని, కావున మా గ్రామ ప్రజలపై దయ ఉంచి పై ఐదు పోస్టులు భర్తీ చేసి



మా గ్రామ సమస్యను తీర్చాలని కోరుతున్నామ్నారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ సురేష్ రెడ్డి, నూతన్ కల్ గ్రామ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్, మేడ్చల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సూనిస్ పాషా, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నోళ్ల భాస్కర్, మాజీ వార్డు సభ్యులు తలారి భూషణం తదితరులు పాల్గొన్నారు.

**నూతన్ కల్ గ్రామాన్ని రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని వినతి**

ఎల్లంపేట్ మున్సిపల్ పరిదిలోని నూతన్ కల్ గ్రామాన్ని రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని కోరుతూ నాయకులు సోమవారం ఎల్లంపేట్ కమిషనర్ స్వామి లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నూతన్ గ్రామ నాయకులు మాట్లాడుతూ నూతన్ కల్ గ్రామంలో సుమారు 2వేల మంది ఓటర్లు ఉంటారని తెలిపారు. అయితే మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి గ్రామాల కొన్ని ఓట్లను, లింగాపూర్, బర్మాజిగూడ కు మరికొన్ని ఓట్లను, నూతన్ కల్ గ్రామంలోని ఎస్సీ కాలనీ ఓట్లను శ్రీరంగవరం గ్రామాలకు కలిపారని ఆవేధన వ్యక్తం చేశారు. దీని వల్ల నూతన్ కల్ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నూతన్ కల్ గ్రామంలోని ఓట్లను నాలుగు గ్రామాలకు కలపకుండా ఓటర్ లీస్టులో మార్పులు చేసి ఒకే గ్రామానికి రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ సురేష్ రెడ్డి, నూతన్ కల్ గ్రామ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్, మేడ్చల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సూనిస్ పాషా, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నోళ్ల భాస్కర్, మాజీ వార్డు సభ్యులు తలారి భూషణం తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా వనపర్తి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ డి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ బాలాజీ నాయక్ వివరాలు తెలిపారు. 2017-25 మధ్యకాలంలో 25 కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు. మెడికల్ దుకాణాలలో ఆల్ఫాజోలం వంటి డ్రగ్స్ ను డాక్టర్ సిఫారసు చేయకుండా ఇవ్వవద్దని ఆదేశించారు. అనుమతులు లేకుండా అలాంటి డ్రగ్స్ ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. కాగా సంబంధిత అధికారి స్పందిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై



చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలని అబ్కారి శాఖ అధికారికి సూచించారు. కల్లు లో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. చిన్నపిల్లలకు కల్లు అమ్మిన దుకాణాల లైసెన్స్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సాగు పై వ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, ఇదివరకే ఏర్పాటు చేసి ఉంటే యాక్టివేట్ చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల సరఫరాపై అనుమానిత ప్రాంతాల్లో దృష్టి సారించి విద్యార్థులను డ్రగ్స్ వైపు మల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సునీత మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈగల్ టీం ఆధ్వర్యంలో కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై పూర్తిగా దృష్టి సాధించి ఎఫ్ఐఆర్ లు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సులు భద్రంగా ఉంచండి

**సత్తుపల్లి ఎం.వి.ఐ శ్రీనివాసరావు.**

**స్కూల్ బస్సు యాజమాన్యాలకు అవగాహన.**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** విద్యార్థుల రక్షణే ధ్యేయంగా ఎప్పటికప్పుడు బడి బస్సులు భద్రంగా ఉంచాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు భద్రత మహోత్సవాల్లో ( జనవరి 1 నుంచి 31 వరకు) భాగంగా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి , కల్లూరు, ఏనుకూరు మండలాలకు చెందిన విద్యాసంస్థల బస్సుల యాజమాన్యాల వారితో సమావేశం నిర్వహించారు.

బస్సుల పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవద్దని ఆదేశించారు.

కనీసం 5 సంవత్సరాలు అనుభవం, అర్హత గల వారిని స్కూల్ బస్సు డ్రైవర్ గా నియమించుకోవాలని సూచించారు. 60 సంవత్సరాలు పైబడిన వారిని, మద్యం సేవించే అలవాటు ఉన్న వారిని బస్సు డ్రైవర్ గా తొలగించాలని సూచించారు. అతివేగంగా , అజాగ్రత్తగా బస్సు నడిపే వారిపై చర్య తీసుకునేందుకు ప్రతి పాఠశాల బస్సు వెనుక ఆ స్కూల్ కరస్పాండెంట్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

పిల్లలను బస్సు ఎక్కించటం , దించటం, విషయంలో సహాయపడేందుకు ఒక సంరక్షకుడు ఉండాలని సూచించారు.

లైట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వైపర్లు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అత్యవసర ద్వారము పనిచేసేలా చూడాలని అన్నారు.

**నేడు డ్రైవర్లకు అవగాహన....**

సత్తుపల్లి ఎం వి ఐ పరిధిలోని డ్రైవర్లకు మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు జరగనుంది. డ్రైవర్లకు కంటి పరీక్షలు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యాజమాన్యాల వారంతా తప్పనిసరిగా తమ డ్రైవర్లను ఈ కార్యక్రమానికి పంపవలసిందిగా సూచించారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు

**తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**ఆస్పత్రి నర్సింగ్,సిబ్బందిని అభినందించిన ప్రిన్సిపల్, డిప్యూటీ సూపరిండెంట్**




**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్, సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నర్సింగ్ సిబ్బంది అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ,డా. రాఘవేందర్, మెడిసిన్ హెచ్ ఓ డి నజ్మ,పాథాలజీ ఎచ్ ఓ డి సుందరీ దేవీ,నర్సింగ్ సూపరినింటెండేట్ కల్పన, యూనియన్ ప్రెసిడెంట్ కవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్,జనరల్ సెక్రెటరీ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ హనుమంతు,విజయ్ కుమార్,ఈసీ మెంబర్స్ అనసూయమ్మ, నారాయణమ్మ,అచ్యుత్ రెడ్డి, పల్లవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,ముస్తఫా,దీక్షిత్ , ఆంజనేయులు,వినోద్, పర్వీన్,జమున తదితరులు పాల్గొన్నారు.

## హకా రైతు సేవ కేంద్రం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** దామరగిద్ద మండల కేంద్రంలో హకా రైతు సేవ కేంద్రం నూతన సంవత్సర క్యాలెండర్ ను నిర్వాహకులు పిడుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామర గిద్ద సర్పంచ్ కన్నిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ అశోక్, ఖాజామియా,మాజీ ఉప సర్పంచ్ చపాలి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ద్యావర్ పల్లి వెంకటప్ప,నీలి మాణిక్యప్ప,తులసి రామ్,వార్డు మెంబర్ లు గడ్డమీది ఉశేనప్ప,కావాలి వెంకటేష్,మొత్తలి కుర్మప,బొడ్యామ్ రాజు,పున ఉశేనప్ప,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కు హాజరైన పెద్దలకు,మిత్రులకు అందరికి పిడుగు శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదములు తెలిపారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బూత్కూరి వెంకటరెడ్డి



**నడిగూడెం, అక్షిత న్యూస్:** సర్పంచుల సమస్యల పరిష్కారానికి చోరవ చూపుతానని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన భూత్కూరి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం నందు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో నిర్వహించిన సమావేశంలో రామాపురం సర్పంచ్ భూత్కూరి వెంకటరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు సర్పంచ్ అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డిని సర్పంచ్ లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్, దాట్ల నాగేశ్వరరావు, పాటిబండ్ల వెంజటేశ్వర్లు, వేల్పుల సోమయ్య, కంభంపాటి సరిత, అట్టూరి పుష్పావతి, చిర్రా రమ్య, దొడ్డి నరసింహారావు, విమలపంగు సరోజిని, ధారావత్ వరలక్ష్మి, కేశగాని సరిత. లు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి కొరట్ల తిరుపయ్య మృతి బాధాకరం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, అక్షిత న్యూస్:** ఎన్ ఎస్ పి డిపార్ట్ మెంట్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగి నడిగూడెం గ్రామానికి చెందిన కోరట్ల తిరుపయ్య



ఆదివారం తెల్లవారు జామున అకాల మరణం తీవ్రగ్భ్రాంతికి గురి చేసిందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మృతుడి నివాసం వద్ద అయన పార్తివదేహం పై పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము, మహీంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, వేపూరి సుదీర్, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, కత్తి విజయ్, దున్న రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాళ్లతో కొత్త జీవితం

### కంసాన్ పల్లి నివాసి బాలప్ప గౌడ్‌కు కృత్రిమ కాళ్ళు ప్రసాదించిన భీష్మ రాజ్ ఫౌండేషన్



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** దామరగిద్ద మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బాలప్ప గౌడ్ కి భీష్మరాజ్ ఫౌండేషన్ నుంచి రూ.60 వేల రూపాయల చెక్కును భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా కృత్రిమ కాళ్ల సాయంతో కొత్త జీవితం ప్రారంభమైనట్లు బాలప్ప గౌడ్ రాజ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డికి బాలప్ప గౌడ్, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకతాయిల అల్లర్లకు చెక్

### షీ టీమ్స్‌తోనే మహిళల రక్షణ

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ, ఇతర ఏవిధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే భయపడకుండా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.

నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, గృహహింసకు గురైన వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టప్రకారం ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కళాశాలలు, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్లు, గ్రామాలు, కాలనీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు గురైనప్పుడు, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల్లో వేధింపులకు గురైనప్పుడు, అలాగే బాలికలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు



వెంటనే షీ టీమ్ పోలీసులను సంప్రదిస్తే సత్వర న్యాయం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళలు సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే వేళ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

నేరుగా ఫిర్యాదు చేయలేని వారు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదులు 109 స్వీకరణ..

### ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి..

### మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



**మేడ్చల్, అక్షిత బ్యూరో:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్లు, 109 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## అప్రమత్తతతో సైబర్ నేరాలకు చెక్

### ఎస్పై కమలాకర్



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్పై కమలాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం, ఎన్ఎస్ఎస్, పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో అధ్యాపకురాలు చైతన్య అధ్యక్షతన విద్యార్థినులకు నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ప్రిన్సిపల్ శారదతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డబ్బులకు సంబంధించి ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని సూచించారు. నేరాల పట్ల అప్రమత్తంగా లేకుంటే డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. మోసపోయామని తెలిసిన వెంటనే దగ్గరలోని బ్యాంకులను లేదా కస్టమర్ సర్వీస్ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఇటువంటి సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతన అప్లికేషన్ వినియోగించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలన్నారు. సైబర్ నేరాలకు గురైనట్లు గుర్తించిన వెంటనే 1930 కు లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి గంగాలక్ష్మి పాల్గొన్నారు.